క్లుప్తంగా

27న వాహనాల వేలం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేసిన 23 వాహనాలకు ఈనెల 27న (శుక్రవారం) పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాల వేలంలో పాల్గొనదలిచిన వారు అదేరోజు ఉదయం స్టేషన్‌లో ముందస్తుగా దరావత్ రుసుం చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

మునగాలలో భారీ వర్షం

మునగాల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత నెలరోజులుగా వర్షం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో వర్షం ఊరటనిచ్చింది. సుమారు అర్ధగంటపాటు కురిసిన వర్షంతో పలు గ్రామాలలో వీధులు జలమయమయ్యాయి. వర్షం .. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు వరి నారు పోసేందుకు అనుకూలంగా మారింది.

కూరగాయల రైతులకు రాయితీలు ఇవ్వాలి



నడిగూడెంలో సొర సాగును పరిశీలిస్తున్న ఏనుగుల వీరాంజనేయులు

నడిగూడెం : కూరగాయల సాగు చేస్తున్న రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలపై రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలని పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పలువురి కూరగాయల సాగు క్షేత్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఉద్యానవన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదర్శ రైతు దున్నా రవి, తదితరులు ఉన్నారు.

అభ్యసన సామర్థ్యాలు సాధించేందుకు కృషిచేయాలి



విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

కోదాడ : విద్యార్థులు భాషా, గణితంలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ ఎండి.సలీంషరీఫ్ అన్నారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులు రాస్తున్న బేస్ లైన్ టెస్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో ఇచ్చిన నోట్ పుస్తకాలు, డైరీలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలి



ఏడీఏకు వినతిపత్రం ఇస్తున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : విత్తన వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం హుజూర్‌నగర్‌లో వ్యవసాయ సహాయ సంచాలకుడు రమావత్ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లో ఇప్పటికే నకిలీ విత్తనాల వ్యవహారం వెలుగు చూసిందని తెలిపారు. రైతులు నార్లు పోసుకుంటున్న ఈ తరుణంలో నకిలీ విత్తనాలు వస్తే రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. డివిజన్‌లోని విత్తనాల దుకాణదారులను సమావేశపరిచి నకిలీ విత్తనాలు అమ్మకుండా, లైసెన్స్ ఉన్న వారు మాత్రమే విత్తనాల విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.బ్రహ్మం, వి.సైదులు, పి.హుస్సేన్, శ్రీను, మురళి, వెంకటరెడ్డి, వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకయ్య, వీరస్వామి, వెంకటి, మల్లయ్య, నరసయ్య, సత్యనారాయణరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

సూర్యాపేట : తలసేమియా బాధితుల కోసం ఎస్‌బీఐ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ఎస్‌బీఐ సూర్యాపేట రీజినల్ మేనేజర్ బి.అనిల్ కుమార్ అన్నారు. జూలై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల ఎస్‌బీఐ టౌన్ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎస్‌బీఐ ఆఫీసర్స్ రీజినల్ సెక్రెటరీ విజయభాస్కర్, సేవా ఏజీఎస్ సురేందర్, టౌన్ బ్రాంచ్ మేనేజర్ సీహెచ్. ఫణి కుమార్, విఠల్ బాబు, కిషోర్, క్రాంతి, అనిల్, రాజ్ కుమార్, రామకృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

రోడ్లపై కంకరతో ప్రమాదాలు



అప్పన్నపేట సమీపంలో రోడ్డుపై ప్రమాదకరంగా కంకర

- అధిక లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ల నుంచి రోడ్లపై పడుతున్న కంకర
- అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న వాహనదారులు

గరిడేపల్లి : మండల పరిధిలో రోడ్లపై కంకరతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మిర్యాలగూడ– కోదాడ ప్రధాన రహదారిపై ఈ సమస్య తీవ్రంగా ఉంది. మండలంలో గల కంకర మిల్లుల నుంచి టిప్పర్లు అధిక లోడుతో వెళ్తుండడంతో కంకర జారి రోడ్డుపై పడుతోంది. రోడ్డుకు ఇరుపక్కల కూడా కంకర ప్రమాదకరంగా ఉంది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కంకర రోడ్డుపై పడి ఉంటుండడంతో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గమనించకుండా వెళ్లి అదుపుతప్పి కింద పడి గాయాలపాలవుతున్నారు. టిప్పర్లు నిత్యం అధిక లోడ్‌తో వెళ్తుండడంతో కంకర రోడ్డుపై పడుతోందని, అయినా సంబంధిత అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. టిప్పర్ల డ్రైవర్లు కూడా రోడ్డుపై కంకర పడుతున్నా ఇష్టారాజ్యంగా కంకర తరలిస్తున్నారని, కంకరపై కనీసం పట్టాలు కట్టడం లేదని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీల నుంచి రోడ్లపై కంకర పడకుండా చూడాలని, రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న కంకరను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్లపై కంకర తొలగించాలి



రోడ్లపై కంకర ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు గాయాలపాలవుతున్నారు. రోడ్లపై కంకర పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. అధిక లోడ్‌తో వెళ్తున్న టిప్పర్లకు పట్టాలు కడితే సమస్య తీరుతుంది.

– గుణగంటి భిక్షం, మాజీ సర్పంచ్, అప్పన్నపేట

గుంతలమయంగా రోడ్డు



నడిగూడెం నుంచి బరాఖత్‌గూడెం వెళ్లే రహదారిపై గుంతలో నిలిచిన నీరు

నడిగూడెం : నడిగూడెం నుంచి మునగాల మండలం బరాఖత్‌గూడెంకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. ఏడాది క్రితం సాగర్ ఎడమ కాల్వ సమీపాన రోడ్డుపై చిన్న గుంత ఏర్పడింది. ఇటీవల నడిగూడెం నుంచి కాగితరామచంద్రాపురం డబుల్ రోడ్డు నిర్మాణానికి కృష్ణానగర్ వద్ద సాగర్ ఎడమ కాల్వ కట్ట మట్టిని భారీ వాహనాలపై తరలిస్తుండడంతో చిన్న గుంత కాస్త పెద్దదై రహదారి ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

నేరేడుచర్ల : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం 24వ రోజుకు చేరింది. బుధవారం 5వ వార్డుల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చుటపై వివరించారు. ప్రస్తుతం వర్షాకాలంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ శ్రీనివాస్‌రావు, కార్యాలయ సిబ్బంది, ఆర్‌పీలు, సమభావన సంఘాల మహిళలు తదితరులు ఉన్నారు.

ఉస్తేల వీరారెడ్డికి ఘన నివాళి



వీరారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఉస్తేల వీరారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం చింతలపాలెంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనం (సీపీఐ కార్యాలయం)లో వీరారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత సీపీఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీరారెడ్డి చింతలపాలెంలో పేదలకు భూములు పంచడం, దళితులకు ఇంటి స్థలాలు అందించడం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్

కోదాడ : ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్ హెచ్చరించారు. బుధవారం కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం పక్కన గల టాటా ఏస్ వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఆటోలు, మినీ టాటా ఏస్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు. అతివేగంగా వాహనాలను నడపవద్దన్నారు., యూటర్న్‌లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు వాహనాల పత్రాలు, లైసెన్స్ వెంటే పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుధాకర్, రామారావు, ఉపేందర్‌గౌడ్, ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో మున్సిపల్ కార్మికులతో కలిసి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ.. కార్మికులందరూ సమ్మెలో పాల్గొని అన్ని పనులు బంద్ చేసి నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, వెంకటి, దుర్గారావు, సైదులు, రాంబాయి, గోపాల్‌దాస్, వీరబాబు, కుమారి, దేవకరణ, రాములు చంద్రకళ పోనుగుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు ఏర్పాటు చేయాలి




నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న బచ్చలకూరి వెంకటేశ్వర్లు

నడిగూడెం : జూలై 7న నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ దిమ్మెలు నిర్మించాలన్నారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ యలమర్తి రాము, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషె, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పందిటి నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం

నేరేడుచర్ల : జూలై 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలతో పాటు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం నేరేడుచర్లలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలను ఏర్పాటు చేసి ఎగురవేయాలన్నారు. సంఘం మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు చింత వినయ్, రాజు, బచ్చలకూరి ప్రసాద్, ఇంజమూరి మలయ్య, రాజు, పున్నయ్య, శ్రీను, సతీష్, విజయ్‌కుమార్, అంజి, నగేష్, సైదులు, గోవర్ధన్, శ్రీకాంత్, వెంకటేష్, నాగరాజు, సుధాకర్, సూర్య, సోమేష్, ఉదయ్, గౌతం, మధు, సిద్దూ తదితరులు ఉన్నారు.


అమావాస్య.. అన్నదానం



నేరేడుచర్ల : అన్నదాన చేస్తున్న కన్యకాపరమేశ్వరి కమిటీ సభ్యులు

నేరేడుచర్ల : అమావాస్య సందర్భంగా నేరేడుచర్లలో పట్టణంలోని ప్రధాన కూడలిలో వాసవి కన్యకాపరమేశ్వరి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందిబండ శ్రీనివాస్, కొత్త లక్ష్మణ్, నటరాజ్, వెంకకటేశ్వర్లు, నర్సింహారావు, పీవీటి, గణేష్, మధు, అంజయ్య, నాగేశ్వర్‌రావు, రవి, వాసు, పుల్లయ్య, విజయ్, శ్రీనివాస్, సైదయ్య, రాము, రామారావు, కామేశ్వర్‌రావు, నాగేశ్వర్‌రావు, అనిల్ గుప్తా తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : అమావాస్య సందర్భంగా బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ నరేష్, పాపారావు, వెంకటేశ్వర్లు, ఝాన్సీరాణి, ప్రవళిక, హరీష్, నాగేశ్వరావు, శ్రీమన్నారాయణ, దయాకర్, నాని, ఆదినారాయణ, పురుషోత్తం, కొండల్‌రావు, శ్రీనివాసరావు, స్వామి, గోపి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం డాక్టర్ కేతిరెడ్డి శ్రావణి దంపతుల సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బట్టు మధు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, కార్యదర్శి సైదిరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, పురుషోత్తంరెడ్డి, చిలకరాజు శ్రీను, నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, జానకిరాములు, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, భానుమతి, నాగమణి, జానయ్య, వెంకట్‌రెడ్డి, బికోజీ, బాలు, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్‌రావు, లాల్ సాహెబ్, సరస్వతి, తదితరులు ఉన్నారు.

గోదాం నిర్మాణానికి భూమి కేటాయించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలంలోని యాతవాకిళ్ల రెవెన్యూ పరిధిలో గల బోడబండతండా వద్ద గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 216లో గోదాం నిర్మాణానికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని బుధవారం జిల్లా కలెక్టర్‌కు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈమేరకు రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికాఅరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. యాతవాకిళ్ల వద్ద గల వేములూరు రిజర్వాయర్ పరిధిలో సుమారు 15 గ్రామాలు, గిరిజన తండాలలలో రైతులు అధిక సంఖ్యలో వరిపంట పండిస్తారన్నారు. ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు వ్యవసాయ మార్కెట్ గోదాం నిర్మాణానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ భూమిని కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్, మాజీ సర్పంచ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాయసెల్ నాయకులు గోవిండ్‌నాయక్ ఉన్నారు.

కూల్ డ్రింక్స్ దుకాణంలో చోరీ

- లక్ష నగదు, అర తులం బంగారం అపహరణ



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

నేరేడుచర్ల : కూల్ డ్రింక్స్ దుకాణంలో దొంగలు లక్ష నగదు, అర తులం బంగారాన్ని అపహరించుకుపోయారు. ఈ ఘటన నేరేడుచర్ల పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. జాన్‌పహాడ్ రోడ్డులో గల జేపీఎస్ కూల్ డ్రింక్స్ దుకాణాన్ని యాజమాని కందిబండ హరిప్రసాద్ తెల్లవారు జామున తెరవగా వాటర్ బాటిల్స్ చిందరవందరగా పడి ఉన్నాయి. దొంగలు దుకాణం వెనుక గల తలుపులకు ఉన్న బేడాన్ని తొలగించి బీరువాలోని రూ. 30 వేల నగదు, క్యాష్ కౌంటర్‌లోని రూ.70 వేలను చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీమ్‌తో వేలిముద్రలు సేకరించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలి

- కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడుగుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేటటౌన్ : విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా జెడ్పీహెచ్‌ఎస్‌లోని పదవ తరగతి గదిలో జరుగుతున్న గణితం క్లాసును, 9 వ తరగతి లో కొనసాగుతున్న బేస్‌లైన్ టెస్ట్‌లను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 రోజుల కార్యాచరణ ప్రతి పాఠశాలలో అమలు చేసి ఆగస్టు 15 నాటికి జిల్లాలో విద్యార్థులందరికీ తెలుగు చదవటం, రాయటం వచ్చేలా తీర్చిదిద్దాలన్నారు. బుక్ డిపో, కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు. కంప్యూటర్‌లకు టేబుల్స్ లేవని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. వంట సిబ్బందిని సమస్యలు ఉన్నాయా అని అడగగా వంట గది కావాలని తెలిపారు. వెంటనే ప్రతి పాదనలు పంపాలని సూచించారు. చర్చి కాంపౌండ్ లో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి స్టాక్, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. పాలు, గుడ్ల నాణ్యతను పరిశీలించి ప్రతి రోజూ పిల్లలకు పోషకాహారం సమయం ప్రకారం అందించాలన్నారు. తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను సందర్శించి సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ కృష్ణయ్య, హెచ్‌ఎం గోలి పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు



మునగాల జడ్పీహెచ్‌ఎస్‌లో పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్న పోలీసులు

నడిగూడెం : యాంటీ డ్రగ్స్ వారోత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో బుధవారం నడిగూడెం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ గందమళ్ల అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హేమ్లాతండాలో..

హుజూర్‌నగర్: మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం మేళ్లచెరువు మండలంలోని హేమ్లాతండా ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ పరమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మునగాల : విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్ కోరారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగంతో జరిగే దుష్పరిణామాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు పెట్టారు.



నడిగూడెం : కరివిరాల మోడల్ స్కూల్‌లో..



హుజూర్‌నగర్ : హేమ్లాతండా ప్రాథమికోన్నత పాఠశాలలో..

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



సన్మానం పొందిన ప్రధానోపాధ్యాయులు

మునగాల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషిచేయాలని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలంలోని ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గుణాత్మకమైన, నైపుణ్యం గల సామర్థ్యాలను, విద్యాప్రమాణాలను విద్యార్థులకు అభ్యసన చేయించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 60 రోజుల కార్యక్రమంలో ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయడం వంటి విషయాల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 25 నుంచి 30 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమానికి సంబంధించి బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలని, ఫలితాలను జూలై 15వరకు ఆన్‌లైన్ చేయాలని కోరారు.

ప్రధానోపాధ్యాయులకు సన్మానం..

ఇటీవల జిల్లా స్థాయిలో మండలం నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు పొందిన కొక్కిరేణి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, బరాఖత్‌గూడెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దీపాదేవి, నేలమర్రి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్‌తో పాటు ఇటీవల రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పిడతల వెంకటేశ్వర్లును ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సాయం



హెచ్‌ఎంకు విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

హుజూర్‌నగర్ : మఠంపల్లి మండలంలోని పెదవీడులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి 2004–2005 విద్యా సంవత్సరంలో అదే పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాసరావుకు రూ.25 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం బరాడి రాము –సునీత దంపతుల కుమారుడు జీవన్ పుట్టినరోజు సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచారసమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. సమితి కోదాడ ప్రెసిడెంట్ వంగవేటి నాగరాజు, కార్యదర్శి స్వామి పుల్లయ్య, ప్రచార కార్యదర్శి బత్తిని కృష్ణ, ఉప కార్యదర్శి వెంకటేష్, తోట రమేష్‌బాబు, ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.